మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 15-08-2025 | సంపుటి : 14 | సంచిక :70 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 15-08-2025 | Volume :14 | Issue:70 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# ఇందిరమ్మ ఇళ్లపై మరో గుడ్ న్యూస్

కాంగ్రెస్ అధికారంలో వస్తే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఈ హామీమేరకు తొలుత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. లబ్దిదారులకు దారులకు విడుదల వారీగా రూ.5లక్షలు అందజేస్తోంది. అయితే నియోజకవర్గానికి 3500 ఇళ్లు మాత్రమే కేటాయించారు. దీంతో మిగిలినవారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదరుచూస్తున్నారు. ప్రభుత్వం తమకు ఎప్పుడు కేటాయిస్తుందా అని పలు చోట్ల పేదలు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

తెలంగాణలోని అన్ని భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సర్వేల విషయంలో, లైసెన్డ్ సర్వేయర్లు పూర్తి చేసిన సర్వేలను రెగ్యులర్ సర్వేయర్లు



వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో నిర్మించనున్న 10 కొత్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు.

## ఉగ్రవాదంపై పోరాటంలో 'ఆపరేషన్ సింధూర్' చరిత్రలో నిలిచిపోతుంది:



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగం ఆలోచన, ప్రేరణ రెండింటినీ ప్రతిబింబించే సంప్రదాయాన్ని కొనసాగించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది రాష్ట్రపతి ముర్ము చేసిన నాల్గవ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలందరికీ తన సందేశంలో అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పూర్తి ఉత్సాహంతో జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఈ రోజులు భారతీయుడిగా ఉండటం పట్ల మనకు గర్వకారణాన్ని ప్రత్యేకంగా గుర్తు చేస్తాయని ఆమె అన్నారు. భారతదేశం ప్రపంచంలోని పురాతన గణతంత్ర దేశాలకు నిలయం. దీనిని ప్రజాస్వామ్యానికి తల్లి అని పిలవడం ఖచ్చితంగా సముచితం. మన ప్రజాస్వామ్య నిర్మాణం మనం ఆమోదించిన రాజ్యాంగం పునాదిపై నిర్మించింది. ప్రజలు గౌరవంగా ప్రవర్తించడం ముఖ్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మనకు అత్యంత ముఖ్యమైనవని అన్నారు. స్వావలంబన భారతదేశం దిశగా మన దేశం వేగంగా దూసుకుపోతోందని, అనేక సవాళ్లు అధిగమిస్తూ.. మన దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది. ఎగుమతులు నిరంతరం పెరుగుతున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ అని అన్నారు. మనం విభజన భయానక దినోత్సవాన్ని జరుపుకున్నాము. విభజన భయంకరమైన హింసను చూసింది. లక్షలాది మంది ప్రజలు వలస వెళ్ళవలసి వచ్చింది. చరిత్ర చేసిన తప్పులకు బాధితులైన వారికి ఈ రోజు మనం నివాళులు అర్పిస్తున్నాము. మన రాజ్యాంగం మన ప్రజాస్వామ్యాన్ని బలంగా ఉంచే నాలుగు స్తంభాలు అయిన నాలుగు విలువలను ప్రస్తావించారు రాష్ట్రపతి. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం,సోదరభావం. స్వాతంత్ర్య పోరాటంలో మనం పునరుద్ధరించిన మన నాగరికత సూత్రాలు ఇవే అన్నారు.

ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అని రాష్ట్రపతి అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జిడిపి వృద్ధి రేటుతో, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవరిస్తోందన్నారు. ప్రపంచ

2లో

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఎమ్మెల్సీ కవిత..



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌ను ఎవెమ్మెల్సీ కవిత శుక్రవారం కలువనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌కు కవిత చేరుకోనున్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం కవిత చిన్న కుమారుడు ఆర్య అమెరికాకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్

2లో

# నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు..

తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లోని నీటిపారుదల శాఖ అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ రివ్యూ మీట్‌లో నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్‌తోపాటు.. ఈఎన్‌సీలు, సీఈలు, ఈఈలతోపాటు పలువురు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. నీటి పారుదల శాఖ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి ఉత్తమ్.

నాలుగైదు రోజులపాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. నీటి పారుదలశాఖలోని లష్కర్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలన్నారు.




ఎవ్వరూ సెలవుల్లో ఉండకూడదని.. కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని ఆదేశించారు మంత్రి ఉత్తమ్. ఒకవేళ చెరువులు నిండితే వాటి పట్ల అలర్ట్‌గా ఉండాలని.. కాలువలు, చెరువులకు ఎక్కడైనా గండ్లు పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఏదైనా ప్రమాదం పొంచి ఉంటే వెంటనే కలెక్టర్లకు.. నీటి పారుదల ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేసమయంలో తెలంగాణలోని ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కృష్ణా, గోదావరినదులు, ఉప నదుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలతో పాటు.. ప్రాజెక్టుల నీటిమట్టాలకు సంబంధించిన వివరాలను మంత్రి ఉత్తమ్ ఆరా తీశారు.

# కాళేశ్వరానికి నేతలు అధికారుల అవినీతి హారతి



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి వరదలై పారిందని, అలక్ష్యం ఏరులై పొంగిందని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ నివేదిక కుండబద్దలు కొట్టింది. దీనంతటికీ కేసీఆర్ పూర్తి బాధ్యుడని సూటిగా చెప్పింది. బ్యారేజీల కుంగుబాటు వ్యవహారం అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగింది కాబట్టే ఆ ప్రాజెక్టు మాటున సాగిన దారుణాలు బయటికి వచ్చాయి. కాదు, ప్రకృతే బయటేసింది. ఓ పెను ప్రమాదం నుంచి తెలంగాణ సమాజాన్ని అప్రమత్తం చేసింది. ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా, నియంతల పాలన సాగుతున్న దేశాల్లో కూడా లేని విధంగా, ఒక ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఆద్యంతం తానే అయి పోషించిన పాత్ర చర్చనీయాంశం అయింది.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఎక్కడ కట్టాలో నిర్దేశించింది కేసీఆర్. ఎలా కట్టాలీ, ఎంత నీరు నిల్వ చేయాలీ, ఎలా నిర్వహించాలీ అన్న విషయాలతో పాటు, ప్రాజెక్టు ఆర్థిక అంచనాలను మార్చేసింది కూడా ఆయనే. సెంట్రల్ వాటర్ కమిషన్, హైపవర్ కమిటీ నిపుణుల సూచనల్ని నామమాత్రంగా కూడా పట్టించుకోలేదు. అప్పటి ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదలశాఖ మంత్రిగా హరీశ్‌రావు, ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ తమ విధుల నిర్వహణలో ఏ మాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించారని ఘోష్ కమిషన్ తప్పు పట్టింది. కాళేశ్వరం నిర్మాణం కోసం ఇచ్చిన ప్రధాన జీవోల్ని అసలు క్యాబినెట్ ముందే ఉంచలేదన్న నిజాన్ని కూడా కమిషన్ బయటపెట్టింది.రూ.38,500 కోట్ల వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టు అంచనాల్ని ఓసారి రూ.71,436కోట్లకు ఆపై రూ.1,10,248.48 కోట్లకు పెంచారు. కాళేశ్వరం లోగుట్టు అంతా ఇక్కడే ఉంది. ఆ పెరిగిన అంచనాలు తలా కొందరు పంచుకున్న కారణంగానే అప్పటి అధికారులు నేతల్ని మించి చురుగ్గా వ్యవహరించి కాళేశ్వరం పూర్తి చేశారు. అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.కె. జోషి స్వయంగా మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం వద్దన్న నిపుణుల కమిటీ నివేదికను తొక్కిపెట్టి కేసీఆర్ మౌఖిక ఆదేశాలకు జీహుజూర్ అన్నారు. నాటి సీఎం అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రాజెక్టుకి సంబంధించి ఫైళ్లను కాబినెట్ ముందుకు రాకుండా చూసుకున్నారు. ఈఎన్‌సీగా ఉన్న సి. మురళీధర్ కేంద్ర జలవనరుల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారు. నాటి ఈఎన్‌సీ హరిరామ్ కాళేశ్వరం ప్రాజెక్టు ఎండీగా ఉండి విచారణ కమిషన్ ముందు బ్యారేజీల గురించి తనకేమీ తెలియదని సిగ్గులేకుండా చెప్పుకున్నారు. వీళ్ళతోపాటు నరేందర్‌రెడ్డి, కె.ఎస్.ఎస్ చంద్రశేఖర్, బసవరాజు, టి. శ్రీనివాస్, ఓంకార్ సింగ్ లాంటి ఉన్నతాధికార్లు కుప్పలు కుప్పలుగా తప్పులు చేసినట్టు ఘోష్ కమిషన్ తేల్చింది. వీరిలో కొందరు అధికారులపై ఏసీబీ దాడులు చేసింది. ఒకొక్కరి దగ్గర రూ.300 నుంచి 500 కోట్ల దాకా అక్రమాస్తులు ఉన్నట్టు తేలింది. అధికారుల వద్దే ఇంత డబ్బు మూలుగుతుండగా కాళేశ్వరానికి అసలు అవినీతి మకిలి అంటనేలేదని బీఆర్‌ఎస్ నాయకులు చెబుతున్నారు. అవినీతి అధికారుల వల్ల మొత్తం అధికార వ్యవస్థకే చెడ్డ పేరు వస్తోంది.

సహజంగా అధికారులు ప్రభుత్వ నిర్ణయాన్ని అమలుపరిచే విధానంలో కీలకంగా ఉంటారు. రాజకీయ నాయకుల కన్నా అధికారులకే సంబంధిత సబ్జెక్టులో సాధికారత ఉంటుంది. ఈ సాధికారత వల్ల ప్రభుత్వాధినేతలు రాజకీయ ప్రయోజనాల్ని ఆశించి తెలిసో తెలియకో చేసే తప్పుల్ని ఒకప్పుడు అధికారులు నియంత్రించేవాళు ్ర. చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వై.ఎస్, ఎన్టీఆర్, చంద్రబాబు లాంటి వాళు సైతం సదరు ఐఏఎస్ అధికారుల మాటని గౌరవించి తమ నిర్ణయాన్ని మార్చుకున్న సందర్భాలు అనేకం. 1966 బ్యాచ్ ఐఏఎస్ అధికారి పీవీఆర్కే ప్రసాద్, ఐఏఎస్ అధికారి శంకరన్, ఈ తరానికి సుపరిచితమైన జయప్రకాష్ నారాయణ... వీరి నిజాయితీ నిబద్ధతల గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటారు. వీరి ఈ తరహా వ్యవహారశైలి వల్ల అంతిమంగా ప్రజలే లబ్ధి పొందారు. సర్వీసెస్ నుంచి వచ్చిన అధికారులకు, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాధినేతలకు మధ్య సమన్వయం సమాజానికి హితం చేయడం ఎంత సహజమో, ఆ బంధం దారి తప్పితే ఎదురయ్యే పరిణామాలు సమాజానికి అంతే చేటు.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



హైదరాబాద్: ఆగస్టు 15న భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుంచి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి 79 ఏళ్లు గడిపోయాయని పేర్కొన్నారు. త్యాగనిరతితో ఎందరో అమరవీరులు, దేశభక్తులు చేసిన ఆత్మార్పణలు మహోన్నతమైనవని కేసీఆర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను కేసీఆర్ స్మరించుకున్నారు.స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు. అహింసా పద్ధతిలో నడిచిన దేశ స్వాతంత్ర్య పోరాట కార్యాచరణ స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఇమిడి ఉందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. జాతి ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం చేసిన త్యాగాలు స్వాతంత్ర్యానంతర భారతదేశంలో స్వార్థ రాజకీయాల కోసం దుర్వినియోగం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య భారతంలో ప్రత్యేక రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ.. పదేళ్ల అనతి కాలంలోనే ఆదర్శంగా నిలవడం గర్వంగా ఉందని కొనియాడారు. అమరుల త్యాగాలను గౌరవించుకుంటూ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకు అందించి, దేశ సమగ్రాభివృద్ధికి దోహదం చేసిన నాడే దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరింత ఇనుమడిస్తాయని కేసీఆర్ స్పష్టం చేశారు.

# ఉగ్రవాదంపై పోరాటంలో 'ఆపరేషన్ సింధూర్' చరిత్రలో నిలిచిపోతుంది: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఆర్థిక వ్యవస్థలో సమస్యలు ఉన్నప్పటికీ, దేశీయ డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. ఎగుమతులు పెరుగుతున్నాయి. అన్ని ప్రధాన సూచికలు ఆర్థిక వ్యవస్థ బలమైన స్థితిని చూపిస్తున్నాయి. ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. దారిద్ర్యరేఖకు ఎగువన వచ్చినప్పటికీ బలమైన స్థితిలో లేని వారు మళ్ళీ దారిద్ర్యరేఖకు దిగువకు వెళ్లకుండా ఉండటానికి అలాంటి పథకాలు భద్రత కల్పిస్తున్నాయని రాష్ట్రపతి స్పష్టం చేశారు. కాశ్మీర్ లోయలో రైలు కనెక్టివిటీని ప్రారంభించడం ఒక పెద్ద విజయమని రాష్ట్రపతి తెలిపారు. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలతో లోయకు రైలు కనెక్టివిటీ ఆ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతుంది. కొత్త ఆర్థిక అవకాశాలకు తలుపులు తెరుస్తుంది. కాశ్మీర్‌లో ఇంజనీరింగ్ ఈ అసాధారణ విజయం మన దేశానికి ఒక చారిత్రాత్మక మైలురాయి. పౌరులకు ప్రాథమిక జీవన సౌకర్యాల హక్కు ఉందని ప్రభుత్వం విశ్వసిస్తుంది. 'జల్ జీవన్ మిషన్' కింద, గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీటిని అందించడంలో పురోగతి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము తెలిపారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా 'ఆయుష్మాన్ భారత్' గురించి ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పథకం అయిన 'ఆయుష్మాన్ భారత్' కింద వివిధ చర్యలు తీసుకున్నారని అన్నారు. ఆ ప్రయత్నాల ఫలితంగా, ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులను మనం చూస్తున్నాము. ఇప్పటివరకు, ఈ పథకం కింద 55 కోట్లకు పైగా ప్రజలకు భద్రతా కవరేజ్ అందించడం జరిగింది. ప్రభుత్వం ఈ పథకం సౌకర్యాన్ని 70 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అన్ని సీనియర్ సిటిజన్లకు, వారి ఆదాయంతో సంబంధం లేకుండా అందుబాటులోకి తెచ్చిందని వెల్లడించారు.

ఈ డిజిటల్ యుగంలో, భారతదేశంలో సమాచార సాంకేతిక రంగంలో అత్యంత పురోగతి సాధించడం సహజం. దాదాపు అన్ని గ్రామాలలో 4%+% మొబైల్ కనెక్టివిటీ అందుబాటులో ఉంది. ఈ సౌకర్యం త్వరలో మిగిలిన కొన్ని వేల గ్రామాలకు విస్తరించబడుతుంది. దీని వలన డిజిటల్ చెల్లింపు సాంకేతికతను పెద్ద ఎత్తున స్వీకరించడం సాధ్యమైంది. తక్కువ సమయంలోనే, భారతదేశం డిజిటల్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మారింది. ఇది ప్రత్యక్ష ప్రయోజన బదిలీని కూడా ప్రోత్సహించింది. సంక్షేమ చెల్లింపులు ఎటువంటి అంతరాయం, లీకేజీ లేకుండా లక్ష్య లబ్ధిదారులకు చేరుతున్నాయి. ప్రపంచంలోని మొత్తం డిజిటల్ లావాదేవీలలో, సగానికి పైగా లావాదేవీలు భారతదేశంలోనే జరుగుతున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. దేశం %ూ×% సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఇండియా-అల్ మిషన్‌ను ప్రారంభించిందని రాష్ట్రపతి వెల్లడించారు. ఈ మిషన్ కింద, భారతదేశం నిర్దిష్ట అవసరాలను తీర్చే నమూనాలను అభివృద్ధి చేస్తారు. గత వారం, ఆగస్టు 7న, దేశంలో 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుకున్నారు. ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ముఖ్య ఉద్దేశ్యం మన నేత కార్మికులను, వారి ఉత్పత్తులను గౌరవించడం. మన స్వాతంత్ర్య పోరాట సమయంలో, 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం జ్ఞాపకార్థం, 2015 సంవత్సరం నుండి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారన్నారు.

స్వదేశీ ఆలోచన 'మేక్-ఇన్-ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్' వంటి జాతీయ ప్రయత్నాలకు స్ఫూర్తినిస్తోంది. మన దేశంలో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగిస్తామని మనమందరం ప్రతిజ్ఞ చేయాలి. సామాజిక రంగంలో చేసిన ప్రయత్నాల ద్వారా, మొత్తం ఆర్థిక అభివృద్ధి బలంతో, భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారే మార్గంలో ఉంది. ఈ అమృత కాల కాలంలో, ముందుకు సాగే జాతీయ ప్రయాణంలో, దేశవాసులందరూ తమకు సాధ్యమైనంత వరకు సహకరిస్తారని నమ్ముతున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశ్వాసం వ్యక్తం చేశారు.

అలాగే శుభాన్షు శుక్లాను కూడా ప్రశంసించారు. శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడం ఒక తరాన్ని పెద్ద కలలు కనేలా ప్రేరేపించిందని ద్రౌపది ముర్ము అన్నారు. ఈ అంతరిక్ష ప్రయాణం భారతదేశం రాబోయే మానవ అంతరిక్ష విమాన కార్యక్రమం 'గగన్యాన్'కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిరూపితమైందన్నారు. మన ఆడ బిడ్డలు మనకు గర్వకారణం. రక్షణ-భద్రతతో సహా ప్రతి రంగంలోనూ అడ్డంకులను అధిగమించి వారు ముందుకు సాగుతున్నారు. క్రీడలు శ్రేష్ఠత, సాధికారత, సామర్థ్యాలకు ప్రతీకగా నిలుస్తున్నారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ కోసం '%ఖీ×ణజు% ఉమెన్స్ వరల్డ్ కప్' చివరి మ్యాచ్ భారతదేశపు 19 ఏళ్ల కుమార్తె.. 38 ఏళ్ల భారతీయ మహిళ మధ్య జరిగిందని గుర్తు చేశారు.

మన సమాజంలో ఎక్కువ భాగం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర వర్గాలకు చెందిన వారు. ఈ వర్గాల ప్రజలు ఇప్పుడు అణగదొక్కబడ్డారనే ముద్రను తొలగిస్తున్నారు. చురుకైన ప్రయత్నాల ద్వారా, ప్రభుత్వం వారి సామాజిక, ఆర్థిక ఆకాంక్షలను సాకారం చేసుకోవడానికి సహాయం చేస్తోంది.

అయితే ఈ సంవత్సరం మనం ఉగ్రవాద భారాన్ని భరించాల్సి వచ్చిందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. కాశ్మీర్ సందర్శించడానికి వెళ్లిన అమాయక పౌరులను చంపడం పిరికితనం, పూర్తిగా అమానుషం. దీనికి భారతదేశం నిర్ణయాత్మకంగా స్పందించింది. జాతీయ భద్రత విషయానికి వస్తే, మన సాయుధ దళాలు ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కోగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఆపరేషన్ సిందూర్ చూపించింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్ మిషన్'ను పరీక్షించడానికి ఆపరేషన్ సిందూర్ కూడా ఒక అవకాశం. ఇప్పుడు మనం సరైన మార్గంలో ఉన్నామని నిరూపించాం. మన స్వదేశీ తయారీ నిర్ణయాత్మక స్థాయికి చేరుకుంది. అక్కడ మన భద్రతా అవసరాలను తీర్చడంలో మనం స్వావలంబన పొందామని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

వాతావరణ మార్పుల సవాలును ఎదుర్కోవడానికి, మనలో మనం కొన్ని మార్పులు చేసుకోవాలని రాష్ట్రపతి సూచించారు. మన అలవాట్లను, మన ప్రపంచ దృష్టికోణాన్ని మార్చుకోవాలన్నారు. మన భూమి, నదులు, పర్వతాలు, మొక్కలు, జంతువులతో మన సంబంధాన్ని కూడా మార్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఎమ్మెల్సీ కవిత..

దంపతుల ఆశీర్వాదం కోసం ఫాంహౌస్‌కు కవిత కుటుంబ సభ్యులు వెళ్లనున్నారు.అయితే.. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ లీక్ తర్వాత కవితను కేసీఆర్, కేటీఆర్‌లు దూరం పెట్టారన్న సంగతి తెలిసిందే. ఆ తరువాత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ సమయంలో ఫాంహౌస్‌కు కవిత వెళ్లింది. అనంతరం వారితో ఎలాంటి సంప్రదింపులు జరగపలేదు. అదే సమయంలో జాగృతి యాక్టివిటీ స్పీడ్ పెంచింది కవిత. ఈ నేపథ్యంలో కేసీఆర్‌తో కవిత కుటుంబ సభ్యుల భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

## టీపీసీసీ అధ్యక్షులు మేనల్లుడు వివాహ వేడుకలకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, ఆగస్టు 14 ( నమస్తే హైదరాబాద్):** విజయవాడలో బుదవారం రాత్రి జరిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మేనల్లుడు పవన్ రాజ్, సాయి శృతి వివాహ వేడుకలలో ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మూసి పరివాహక ప్రాంతాలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు

## ౧- అప్రమత్తంగా ఉండాలని సూచించిన తవిడ బోయిన గిరిబాబు, నాయకులు





**ఉప్పల్, ఆగస్టు 14( నమస్తే హైదరాబాద్ ):** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం మూసి పరివాహక ప్రాంతం, రామంతపూర్ భగాయత్ కాలనీలలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు ఆధ్వర్యంలో నాయకులు పర్యటించి పరిస్థితిని తెలుసుకొని స్థానికులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవలసిన సూచనలను వారికి తెలియజేశారు . మూసి పరిహారక ప్రాంతంలో వరద నీరు పెద్ద ఎత్తున వస్తుండడంతో జాగ్రత్తలు పాటించాలని స్థానికలకు వివరించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తామని వారికి తెలిపారు. రెండు రోజులపాటు పెద్ద ఎత్తున భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు సూచించే సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్ , పబ్బోజు బిక్షపతి చారీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టి. ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు, వాసులు కాసిం గౌడ్, సోమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలకు కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, ఆగస్టు 14 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారంలో స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెన్స్ట్రువల్ అవేర్నెస్ క్యాంపన్ లో బియాన్ డోనర్స్ ద్వారా అడలోసెండ్ గర్ల్స్ కి 60 మంది అమ్మాయిలకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్రెసిడెంట్ గ్రేస్, జనరల్ సెక్రెటరీ గంగారపు సత్యపాల్, ట్రెజరర్ లాజరస్, అడ్వైజర్ శాంసన్, మేరీ, కిట్స్ స్పాన్సర్ శివమణి స్థానిక లోకల్ లీడర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సొసైటీ సభ్యులు పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు .

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ







**ఉప్పల్, ఆగస్టు 14 ( నమస్తే హైదరాబాద్ ):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల, ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ఎన్ సి సి యూనిట్ ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని కళాశాల నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల డైరెక్టర్ రెవ. బ్రదర్ జాన్ కల్లరక్కల్ ప్రారంభించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. ప్రశాంత్, నవీన్, సంతోష్ లు ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ త్రివర్ణ పతాకాలను ఊపుతూ, "ప్రతి ఇంటా జెండా ఎగరాలి" అనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్, ఆగస్టు 14 ( నమస్తే హైదరాబాద్):** 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించబడింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ట్యాంక్‌బండ్‌పై ప్రజలు అంతా ఒక్కటైన ఉత్సాహంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ , బండారు శ్రీ వాణి వెంకట్రావు, వేముల తిరుపతయ్య, కల్మకల లింగం, శీలం సుధా , పాల్గొని, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ దేశభక్తి నినాదాలతో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఇంటా జాతీయ పతాకం ఎగరాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నాయకులు పునరుద్ఘాటించారు





## మహనీయుల చిత్రపటాలు బహుకరణ

**నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 14)** నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సంపేట వీరభద్రం మరియు వారి కుమారుల సహకారంతో స్వచ్ఛందంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి మహనీయుల చిత్రపటాలను కార్యదర్శి అరుణ్ కుమార్ కు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామానికి తమ వంతుగా సహకారం అందిస్తామని అన్నారు.అనంతరం వారిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాక లింగమల్లు,దేవరకొండ నవీన్, రావుల వినయ్,జానయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్ నాగరాజు,గణేష్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సిటీ వరంగల్ సైకిల్ రైడర్స్..



**కాజీపేట్ ఆగష్టు 14 నమస్తే హైదరాబాద్** విద్యాసాగర్ ,జయరాజు మరియు సభ్యులు హనుమకొండ కలెక్టరేట్ నుండి హసన్పర్తి వరకు తిరిగి హసన్పర్తి నుండి హనుమకొండ కలెక్టర్ ఎవరు మొత్తము 25 కిలోమీటర్లు సైకిల్ పైన జాతీయ జెండాను ధరించి జాతీయ నినాదాలు చేసుకుంటూ ముందస్తుగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించడం జరిగినది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పానుగంటి గిరి వారి తమ్ముడు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి కృష్ణ జయశ్రీ వివాహం భార్గవి గార్డెన్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించారు. వారితో పాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, ఏల సుందర్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, కూతటి నరసింహులు, తాటి పెల్లి మహేష్, తోటకూరి కిష్టయ్య, గోలి ఉప్పల్ రెడ్డి, ఎడమ నర్సింహారెడ్డి, ఈదునూరి నరసింహారెడ్డి,కొల్లూరి సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంకుబండ్ పైన ఏర్పాటు చేయాలి

**తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొలకపురి శ్రీకాంత్ గౌడ్**



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగష్టు 14)** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల18వ తారీఖున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంకుబండు పైన ఏర్పాటు చేయాలని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,గౌడ ప్రజాప్రతినిధులు అందరూ స్పందించి వెంటనే 18వ తారీకు ట్యాంక్ బండ్ పైన విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయాలని అన్నారు.లేనియెడల పెద్ద ఎత్తున తెలంగాణలోని 33 జిల్లాలలో గౌడ మహిళా సంఘాలను,యువజన సంఘాలను,కల్లుగీత వృత్తిదారులను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ రాష్ట్రాన్ని అష్టదిగ్బంధనం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిదంగా జనగామ జిల్లాకు సర్దార్ పాపన్న గౌడ్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొగలగాని అనిల్ గౌడ్ నాగారం మండల అధ్యక్షులు అనంతుల సత్తయ్య గౌడ్ లింగయ్య గౌడ్ నాగరాజు శ్రీను శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి నేత మేకల దయాసాగర్ రెడ్డి





**ఉప్పల్, ఆగష్టు 14 ( నమస్తే హైదరాబాద్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో పిపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్డు లో నిర్వహించిన " తిరంగా ర్యాలీ" లో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి లతో కలిసి బిజెపి నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు ముందుగా స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలుగా అందరం సామూహికంగా వేడుకలను బడిలో లేదా ప్రభుత్వ సంస్థలలో జరుపుకున్నాము కాని మన దేశ ప్రధాని నరేంద్ర మోది 2022 సం॥ నుండి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసే విధంగా మరియు ప్రతి పౌరుడికి మరింత బాధ్యతను అలాగే మన జాతి అయిక్యతను చాటే విధంగా ఈ హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం చాలా హర్షణీయం అని పేర్కొన్నారు, అలాగే మన దేశంలో ఉన్న ప్రతీ ఒక్కరూ తన మతాన్ని, కులాని మరిచి తమ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం అని తెలిపారు.

## ఘనంగా శ్రీ అభయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వల్లందాసు మహేష్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, ఆగష్టు 14 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ శ్రీ అభయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వల్లందాసు మహేష్ జన్మదిన వేడుకలు అభిమానులు, కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, కుల బాంధవుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ ను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకలు డాక్టర్ మహేష్ ఇలాంటి జన్మదిన వేడుకల్లో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వల్లందాసు మహేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల నాగరాజు ,యెన్నం రాజేందర్ ,దాసు సురేష్, గుజ్జరి శేఖర్ ,తమల శ్రీను ,రాచకొండ శివ కుమార్,అరవింద్ , గుణాకర్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా గుండాల మల్లేష్ గౌడ్ నియామకం

**నమస్తే హైదరాబాద్ (హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 18 న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం కలిమెర గ్రామానికి చెందిన గుండాల మల్లేష్ గౌడ్ నీ రాష్ట్ర ప్రభుత్వం రెండవసారి నియామకం చేశారు నా నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారికి గుండాల మల్లేష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గౌడుల ఆవున్నత్యాన్ని మరియు ఎదుగుదలకు తోడ్పాటు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.

గౌడ జాతి మరియు కల్లు గీత వృత్తి దారుల అభివృద్ధి కోసం పని చేసి నందుకు గుర్తింపు గా నల్లగొండ జిల్లా నుండి రెండవసారి రాష్ట్ర కన్వీనర్ గా ఈ నియామకానికి సహకరించిన టాడి కార్పొరేషన్ ఎండి మరియు బిసి కార్పొరేషన్ ఎండి మరియు సిబ్బందికి గౌడ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గట్టు రామచంద్రయ్యగౌడ్ మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ ,మరియు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్సీ స్వామి గౌడ్, టాడి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లెరవికుమార్ గౌడ్ మరియు గౌడ్ ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా గౌడఅన్నలకు అనుబంధ సంఘాల నాయకులకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు

## వర్షాలు, వినాయక నిమజ్జన కార్యచరణ సమావేశం



**ఘట్కేసర్ ఆగష్టు 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పురపాలక సంఘం కార్యాలయం నందు 14.08.2025 మధ్యాహ్నం 3:00 గంటలకు ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయములోని మీటింగ్ హాల్ లో కమీషనర్ పి. రాజేశ్ అద్వర్యంలో ప్రస్తుత భారీ వర్షాల గూర్చి మరియు రానున్న వినాయక నిమజ్జనము కొరకు చేపట్టవలసిన కార్యాచరణ గూర్చి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఘట్కేసర్ సి.ఐ. ఏం.బాల స్వామి , ఘట్కేసర్ ఎస్.ఐ ఎ.శేకర్, ఘట్కేసర్ ట్రాఫిక్ ఎస్.ఐ. ఎం.విజయ్ కృష్ణ , పోచారం మునిసిపల్ డి.ఇ.ఇ. ఎ.మహిపాల్, పోచారం మునిసిపల్ మేనేజర్ టీ.అశోక్ ,ఇరిగేషన్ డి.ఇ.ఇ. పరమేష్ , ఆర్ %డ% బి ఏ.ఇ.ఇ శ్రీమతి బి. సింధు ప్రియ, రెవిన్యూ డిపార్టుమెంటు జూనియర్ అసిస్టెంట్ జీ.ప్రవీణ్ , ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఐ/ఓ ఏఈ/ ఓపీ ఏం ప్రసన్నా%శీ%జనేయులు, మత్స్య శాఖా డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్, ఏం ఎం డి శ్రీమతి ఎ.సుకీర్తి, ఘట్కేసర్ మునిసిపల్ మేనేజర్ సతీష్ , సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ రాజేష్ మరియు ఇతర ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# పీహెచ్ సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ రావు





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రి పరికరాలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని మందుల నిల్వలు కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సాల తీరు ఓపి దస్త్రాలను పరిశీలించారు. రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు, గర్భిణులు వివరాలు ఆసుపత్రిలో నమోదు చేసి ఇక్కడే ప్రసవం అయ్యేలా చూడాలని సూచించారు. 24 గంటల హాస్పిటల్ ఉండడంవల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని. ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల డాక్టర్ మెడికల్ ఆఫీసర్ రవితేజ, డాక్టర్ మనోజ్ కుమార్, సూపర్వైజర్ సంపూర్ణ, దయమని, స్టాఫ్ నర్స్ లు శ్రీలత. హేమలత. ఆశ వర్కర్ల, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సన్ ఎక్స్ టెక్నాలజీస్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**కెపి హెచ్ బి కాలనీ లోని సన్ ఎక్స్ టెక్నాలజీస్ కోచింగ్ సెంటర్ అడబాల షణ్ముఖ ఆహ్వానం మేరకు, జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులకు సాంకేతిక విద్య ప్రాధాన్యతపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన, నేటి యువత కంప్యూటర్ మరియు సాఫ్ట్‌వేర్ రంగంలో నైపుణ్యం సంపాదించి సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రాంతీయ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు విస్తృతంగా పాల్గొన్నారు. కోచింగ్ సెంటర్‌లో వివిధ సాంకేతిక కోర్సులు, ప్రోగ్రామింగ్ భాషలు, మరియు కెరీర్ మార్గదర్శక శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా చర్చలు జరిపి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.

# మామిడిపల్లి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తం

- కంపు కొడుతున్న ఎస్సీ కాలనీ
- రెండు నెలలుగా విన్నవించిన స్పందించని పంచాయతీ కార్యదర్శి
- పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది
- చేసేదేమీ లేక ఎవరి ఇంటి ముందు వారే శుభ్రం చేసుకుంటున్న వైనం





**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 14)** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో మురికి కాలువలలో వ్యర్థాలు పేరుకపోయి శుభ్రం చేయకపోవడంతో మరుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతూ రోగాలకు నిలయంగా మారాయి. మురుగునీరు నిలిచి దోమలబెడద క్రమేపి పెరుగుతుంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోగాల బారిన పడుతున్నారు. అనేక చోట్ల మురికి కాలువలో చెట్లు పెరిగి మట్టిదిబ్బలతో పేరుకుపోయి ఉన్నాయి. దీంతో చిన్నపిల్లలు ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నామని వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి కి రెండు నెలలుగా సమస్యను విన్నవించినప్పటికీ స్పందించలేదని వాపోతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి విషయం చెప్పినప్పటికీ పట్టించుకోకపోగా పైగా మీరు తీసుకుంటే మీకే పెద్దపెంట కుప్ప అవుతుంది కదా అని అంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. చేసేది ఏమీ లేక ఎవరి ఇంటి ముందు వాళ్ళమే మురికి కాలువలో ఉన్న వ్యర్థాలు వేమే తొలగించుకుంటున్నామని ప్రజలు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. కొన్ని బజారులకి అసలు మురికి కాలువలు లేకపోవడంతో బజార్లో నీళ్లు పొలాలలోకి పోయేసరికి రైతులు గొడవ పడుతున్నారని అన్నారు. వర్షాకాలం కావడంతో పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగి ప్రధాన మురికి కాలువలు మూసుకు పోవడంతో మురుగు నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న మెయిన్ కాలువలలో అక్కడక్కడ మాత్రమే శుభ్రం చేసి ఎస్సి కాలనీలలో ఉన్న మురికి కాలువలను పట్టించుకోకుండా గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు అని కాలనీవాసులు అంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్య ధోరణి వలన పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని ఇప్పటికయినా వెంటనే అధికారులు స్పందించి పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలని మామిడిపల్లి ఎస్సీ కాలనీ వాసులు అయిన పేరాల రాజశేఖర్, పడిశాల వీరస్వామి ఇరుగు దానయ్య పేరాల సోమమల్లు తదితరులు అలాగే మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రైతు సంబరం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి





**నమస్తే హైదరాబాద్ :** రైతు సంబరం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని మోడీ రైతులకు భరోసానిస్తూ, అన్నము పెట్టే రైతన్నని ఆధుకోవాలనే సంకల్పముతొ ప్రతి రైతుకు రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు 20,000 రూపాయలును ఉచితంగా ఇస్తూన్నందుకు,మొదటి విడుతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏడువేలరూపాయలు అందించినందుకు ధన్యవాదాలు తెలియచేసస్తూ, కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ పిలుపుతో రైతు సంబరం సభకి నియోజక వర్గం లోని అన్ని గ్రామాలనుండి స్వచ్ఛందంగా ట్రాక్టర్లుతో ర్యాలీ నిర్వహించి,కైకలూరు మార్కెట్ యర్డ్ లో సభలో ఎన్.డి.ఏ. నాయకులు,రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని,ఎమ్మెల్యే కామినేని నాలుగు మండలాల ఎన్.డీ.ఏ.కూటమి నాయకులతో కలసి ప్రధాని మోడీకి,సీఎం చంద్రబాబు నాయుడు కి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం నిర్వహించి అందరికీ మంచి చేసి ప్రతిఒక్కరికి అండగా నిలబడి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడానికి యేనలేని కృషిని చేస్తున్నారన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు,తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండల యూవ నాయకుడైన ఆదిత్య చౌదరి ఆధ్వర్యంలో ముదినేపల్లి అన్ని గ్రామాలనుండి రైతులు,ఎన్.డీ.ఏ.నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహా

# ఘట్కేసర్ మున్సిపాలిటీ లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**ఘట్కేసర్ ఆగస్టు 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ పి రాజేష్ మాట్లాడుతూ వాతావరణ శాఖా రానున్న మూడు రోజులలో భారి వర్షాల కురుస్తాయని వాతావరణ నివేదిక విడుదల చేశారు. నివేదిక మేరకు సిడిఎంఏ ఆదేశించిన సూచనాల మేరకు ఘట్కేసర్ పురపాలక సంఘము నందు 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడము జరిగినది. ఘట్కేసర్ పురపాలక సంఘము లో భారి వర్షాలు వచ్చే అవకాశము ఉన్నందున అందరు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అవంచనియ సంఘటనలు జరిగినచో ఈ దిగువ చూపిన ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు ((1)08415-223300
(2) 9505443353) అని అన్నారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్



**ఘట్కేసర్ ఆగస్టు 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్ కృష్ణ కానిస్టేబుల్ 13.8.2025 సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు కేవలంపేట చౌరస్తా వద్ద ట్రాఫిక్ వీధుల్లో ఉండగా జూలూరు గ్రామానికి చెందిన అజయ్ రెడ్డి( 27) తన వోక్స్వాగెన్ పోలో కార్ రాంగ్ రూట్లో తీసుకొని వెళ్తుండగా, బండి ఆపడానికి ప్రయత్నించిన కానిస్టేబుల్ కృష్ణ ను కారులో ఉన్నటువంటి అజయ్ రెడ్డి తాగిన మైకంలో కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవర్తిస్తూ బూతు మాటలు తిడుతూ దాడి చేసినాడు. ఇది వీడియో తీయడానికి ప్రయత్నించగా అతని యొక్క మొబైల్ తీసుకొని పగలగొట్టినాడు, కానిస్టేబుల్ ఇట్టి సంఘటనను పోలీస్ స్టేషన్లో తెలియజేయడంతో, కృష్ణ ఫిర్యాదు మేరకు అజయ్ రెడ్డి పై కేసు నమోదు అయింది. దర్యాప్తు నిర్వహించిన పోలీసులు అజయ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించడం జరిగింది.

# సి సి షర్ఫ్ మెమోరియల్ హాస్పిటల్ చే చౌదర్ గూడ లో ఉచిత వైద్య శిబిరం

**పోచారం ఆగస్టు 14(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్. పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడలో సీసీ షర్ఫ్ మెమోరియల్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం శుక్రవారం (15 ఆగస్ట్) చౌదరి గుడా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రజలకు ఉచిత వైద్య శిబిరం, కీళ్లకు సంబంధించిన వ్యాధులకు స్పెషలిస్ట్ డాక్టర్లను పిలవడమైనది. హాస్పిటల్ అడ్రస్ 3%-4-%801, బర్కత్ పుర, హైదరాబాద్ 500527. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 0402756666/9848675666 %-% ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోగలరు.

# వెంకట పాపయ్య నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని. కాబట్టి నిధులు మంజూరైన వెంటనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షులు జనార్ధన్ రావు, పోశెట్టిగౌడ్, రమేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** తెలంగాణా జనసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారాం రాజలింగం %ూ% లక్ష్మి కుమారుడు రాధారాం శ్రీకాంత్ , సౌమ్య వివాహ వేడుక గౌడవల్లి, బసురగడి గ్రామం లోని శ్రీ తార కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ బోర్డు మెంబర్ జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి మరియు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తధితరులు పాల్గొన్నారు.

## విభజన గాయాల స్మృతి దినం



**ఘట్కేసర్ ఆగస్టు 14 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ, హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్ లో భాగంగా సాయంత్రం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా లో విభజన గాయాల స్మృతి భారత దేశ విభజన సమయంలో జరిగిన మారణహోమానికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, అనంతరం జాతీయ జండాలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు పాడిగం వీరేశం, సహకోశాధికారి పవన్ సింగ్, సినియర్ నాయకులు మడిపడిగా ఆంజనేయులు, గడీల శశికాంత్ రెడ్డి, సునీల్ బూత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయం


### మెంటా నరసింహారావు ఆధ్వర్యంలో భారీ సంబరాలు



**నమస్తే హైదరాబాద్ :** పులివెందుల ,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా పామూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మెంటా నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా కనిగిరి ఏం సి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండల పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని గురువారం మమ్మీ డాడీ సెంటర్ నందు బాణసంచా కాల్చి స్వీట్స్ పంచి ఆనందం వ్యక్తం ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు డైరెక్టర్ రహీముల్లా, తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, నొసంగి నాగేంద్ర చారి,హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ నర్సింగ్ సాంబయ్య, పందిటి హరీష్, మోబీన మౌలాలి, నర్సింగ్ సాంబయ్య, కొండ నరసింహులు,బూత్ ఇన్చార్జి బండ్ల నారాయణ మరియు కూటమి నాయకులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని కలవల్ల గ్రామానికి చెందిన అబ్బూరి మాల్యాద్రి కుమారుడు మురళీధర్ ఝాన్సీ రాణి వివాహం బుధవారం రాత్రి కందుకూరు పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరగా ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావుకుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో కాంస్యం సాధించిన భూక్య మనస్విని

### బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో తృతీయ స్థానం సాధించిన వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ మనస్విని







వెస్ట్ బెంగాల్లో జరిగిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025లో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న భూక్య చందర్ గారి కూతురు భూక్య మనస్విని అసమాన్య ప్రతిభ కనబరిచింది. డబుల్స్ విభాగంలో సెమీ ఫైనల్ చేరి అద్భుతంగా ఆడి, తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుంది ఈ సందర్భంగా మనస్విని యొక్క ప్రతిభను అభినందించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు భూక్య హరిలాల్ మరియు బందనపల్లి గ్రామ ప్రముఖులు.



## వివాహ వేడుక లో.. డాక్టర్ ఆకుపాటి వెంకటేష్

**నమస్తే హైదరాబాద్ :** సిఎస్ పురం మండలంలోని నారాయణ స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జైరెడ్డి కుమారుడు నితిన్ రెడ్డి వివాహ వేడుకలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘ అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ , బోయిన రాయుడు , మన్నేపల్లి రవి కుమార్ , దరిశి మణికంఠ తదితరులు పాల్గొని నూతన వరుడి నీ ఆశీర్వదించారు.

## కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం !ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**నమస్తే హైదరాబాద్ :** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంక్రింద రైతులందరికీ తొలి విడత పెట్టుబడి సాయం విడుదలైన శుభసందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వ్యవసాయ మార్కెట్ వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీలో ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు తాను స్వయంగా ట్రాక్టర్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ%శీ%లోనియోజకవర్గంలో రైతులు హాజరయ్యారు.

## గృహప్రవేశ కార్యక్రమం లో.. డాక్టర్ ఆకుపాటి వెంకటేష్



**నమస్తే హైదరాబాద్ :** సి ఎస్ పురం పట్టణంలోని ఎంపీటీసీ మన్నేపల్లి పెద్దన్న నూతన గృహప్రవేశ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘ అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ , బోయిన రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ భూతాన్ని అంతమొందించాలి:

### – శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు

**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థులు ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని ఒంగోలులోని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శర్మ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అనే అంశంపై గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, యాంటీ ర్యాగింగ్ అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన.. వక్తృత్వ పోటీలకు డిగ్రీ విద్యార్థుల నుండి చక్కటి ప్రతిస్పందన రావడం ఎంతో సంతోషాన్ని కలుగ చేసిందని తెలిపారు.

విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైన అంశమని వివరించారు. క్రమశిక్షణ మీరి సాటి విద్యార్థులను ర్యాగింగ్ పేరిట వేధింపులకు గురి చేయడం చట్ట విరుద్ధమని వెల్లడించారు. విద్యార్థులు చక్కటి వ్యక్తిత్వ వికాసాన్ని మానవీయ విలువలను కలిగి ఉండేందుకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు కోరారు. అనంతరం యాంటీ ర్యాగింగ్ ప్ల కార్డులతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గాయత్రి.. మోహన్ , శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపిలేని వర్షంతో మత్స్య సొసైటీలకు అపార నష్టం

## సూర్యాపేట జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ వీరయ్య




**నమస్తే హైదరాబాద్ :** ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో వాగులు వంకలు పొంగి పొరలి ఊర చెరువుల్లో నీటి ఉధృతితో మత్స్య సంపద కొట్టుకుపోయిందని సంవత్సరం కష్టపడి పెంచిన చేపలు పోతుంటే చూస్తూ ఏమి చేయలేని దుస్థితిలో మత్స్య సొసైటీలు ఉన్నాయని, ప్రభుత్వం సొసైటీలను ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పేరబోయిన వీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సహకారంతో మత్స్య పెంపకాలు అమ్మకాలు తోని జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులను ఆదుకోవాలని, సంవత్సర కాలపు జీవనోపాధి పోయినట్లే అయిందని, వ్యవసాయ రైతులు మాదిరిగానే పంట నష్టపోయినట్లుగా గుర్తించి ప్రభుత్వానికి చెల్లించే ఫీజును మాఫీ చేయాలని జిల్లాలోని అన్ని సొసైటీలను ఆదుకోవాలని కోరారు.

# భారత స్వతంత్ర సమరయోధులు ను స్మరించుకొను కార్యక్రమం





**నమస్తే హైదరాబాద్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నారాపూరాజు రామచంద్ర రావు గారి పిలుపుమేరకు భారత స్వతంత్ర సమరయోధులను స్మరించుకొంటూ వారిని గుర్తుచేసుకొంటూ ఈ రోజు అనగా గురువారం 14-08-2025 న మన కోదాడ పట్టణంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్నటువంటి స్వతంత్ర సమరయోధులు మరియు మొట్టమొదటి కోదాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గునుగుంట్ల చిన్న అప్పయ్య గారి విగ్రహంను నీటితో శుద్ధి చేసి పూలమాల వేయడంజరిగింది, మరియు కోదాడ బస్టాండ్ ముందు ఉన్నటువంటి స్వతంత్ర సమరయోధులు మరియు మొట్టమొదటి కోదాడ అసెంబ్లీ నియోజకవర్గా ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రివర్యులు గారైన అక్కిరాజు వాసుదేవ రావు గారిని స్మరించుకుంటూ అతని విగ్రహం నీటితో శుభ్రం చేసి పూలమాలను వేయడం జరిగింది,ఈ సందర్బంగా కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ గారు మాట్లాడుతూ, అప్పయ్య గారు వాసుదేవ గారు ఆనాడు కోదాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకవేల్లినరాని, గాందేయవాద సిద్ధాంతలతో ఈ నియోజకవర్గంను అభివృద్ధి చేసినరాని వారియొక్క ఆదర్శలను పాటిస్తూ మన బీజేపీ కార్యకర్తలు పలు అభివృద్ధి పాటుపడుతూ ముందుకు వెళ్లాలని అది వాళ్ళకి ఇచ్చే మన ఘన నివాళులు అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు గోదేశీ లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శులు వనం నాగేశ్వరరావు, పైడిమర్రి సతీష్, జిల్లా బీజేపీ నాయకులు ఓరుగంటి పురుషోత్తం , ఇరుకుల్లా చెన్నకేశవరావు ,అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ ,కోదాడ రూరల్ మాజి మండల అధ్యక్షులు దేవరశెట్టి సత్యనారాయణ , మరియు అంబటి సుధాకర్ రెడ్డి , గుంటుకుంట్ల శ్రీనివాస్ , జెల్లా జనర్దన్, ఈశ్వర్ రావు, నాగేంద్ర చారి, మునగాల శ్రీనివాస్, భాగ్యరాజ్, హనుమంతరావు, కొంద్రు రవి, పిడతల శంకర్, వెంకటేశ్వర్లు గారు మరియు బీజేపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకున్న కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నడిగూడెం మండల కేంద్రంలోని యస్. సి. కాలనీలో పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరు చేరి, నిత్యావసరాలు పాడయి, తినటానికి ఇబ్బంది పడుతున్న పరిస్థితిని తెలుసుకున్న కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి తక్షణవే లంజపల్లి భాను కుటుంబానికి 5000/-రూ. లు. మరియు దివ్యాంగురాలు దున్న త్రిషాలిని కు 3000/-రూ. లు. ఆర్థిక సాయం అందించారు.
ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం, అధికారులు స్పందించి, త్రాగు నీరు భోజన వసతి ఏర్పాటు చేసి, వారి సమస్యను పరిష్కరించాలన్నారు.
ఈ కార్యక్రమంలో యం. యస్. విద్యా సంస్థల సీ. ఇ. వో. యస్.యస్. రావు, పనస నాగేశ్వర రావు, సరికొండ నాగరాజు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేయకపోవడం దారుణం

## వ్యా.కా. సం. నేత ధనుంజయ నాయుడు




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరఫరా చేసే యూరియా పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తెలంగాణ రైతాంగ జీవితాలతో చెలగాటమాడుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనంజయ నాయుడు అన్నారు. సూర్యాపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఈ ఖరీఫ్ సీజన్లో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా అందుకు తగ్గట్టు కాకుండా తక్కువ సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందని, ఇప్పటి వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం చేయాల్సిన అన్ని రకాల ప్రయత్నాలు చేసి చివరకు రైతాంగం చేతిలో చావు దెబ్బతిని భారత దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి వారు తెచ్చిన నల్ల చట్టాలను ఉపసంహరించుకున్న సంగతి దేశ ప్రజలు దేశ రైతాంగం ఇంకా మర్చిపోలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తెలంగాణకి ఇవ్వవలసిన యూరియాని తక్షణమే సరఫరా చేయాలని అందుకు తెలంగాణలోని ఎంపీలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దగ్గరకు వెళ్లి రాష్ట్ర రైతాంగ పరిస్థితిని వివరించి మనకు ఇవ్వాల్సిన యూరియాను సాధించే దిశగా ముందుకు వెళ్లాలని లేకపోతే తెలంగాణ ప్రజలు తెలంగాణ రైతు సంఘం బిజెపి పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆయన వెంట ఊదార వెంకన్న, కొమ్మరాజు వెంకట్, చింతకుంట్ల సైదులు, ఎస్.కె సయ్యద్, కటిక అల్లాచారి, కుమ్మరికుంట వెంకటేశ్వర్లు, దస్తగిరి, గురుస్వామి ఉన్నారు

# వరద బాధితులకు అండగా నిలిచి ఆదుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేకమంది ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గ్రహించి, నడిగూడెం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ లో జలమయం అయ్యి ఇళ్లలోకి చేరిన వరద నీరును గమనించి రాత్రి, పగలు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి స్థానిక ఎస్సై, ఎమ్మార్వో, కార్యదర్శి, యువకులతో కలిసి ఎలాంటి నష్టాలు జరగకుండా చర్యలు చేపట్టిన కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్. ఈ సందర్భంగా వరద బాధితులకు అల్పాహారాలు అందించి వారికి చేదోడు వాదోడుగా నిలిచినారు. ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపురి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ, ఎవరి ఇళ్లలోకి వరద వచ్చినట్లయితే సంబంధిత అధికారులకు, యూత్ పిల్లలకు ఫోన్ చేసినట్లయితే వారు తక్షణమే స్పందించి మిమ్ములను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారని తెలిపారు.



# పేద వృద్ధురాలు దహన సంస్కారాలకు మహిళా సంఘాల ఆర్థిక సహాయం



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులో గల కొత్తపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలు మృతి చెందినది వారు ఉండటానికి ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబం కావడంతో లక్ష్మమ్మ అంత్యక్రియలకు వార్డులోని సమభావన సంఘాల మహిళలు కొంతమంది ప్రజలు ఆర్థిక సహాయం చేసి మరణించిన వృద్ధురాలి భర్త కొత్తపల్లి ముత్తయ్యకు 8850/-రూపాయలు ఆర్థిక సహాయం అందచేసి తమ వంతుగా ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ చెరుకుపల్లి అఖిల, గంధం రాణి, సూరపల్లి సత్య కుమారి, మరియు మహిళా సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం యాదగిరి, కాంపాటి పుల్లయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం ఖూనీ

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి




**నమస్తే హైదరాబాద్ :** దొంగ ఓట్లతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. ఎఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు దొంగ ఓట్లపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్జీ కళాశాల వద్ద రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి ప్లే కార్డులు ప్రదర్శించారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దొంగ ఓట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. దొంగ ఓట్లన్నీ బిజెపి నాయకులే నమోదు చేయించారని ధ్వజమెత్తారు. ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో సహా వీటిని బయటపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.
చేయించారని తెలిపారు.
దొంగ ఓట్లపై ఇప్పటికైనా కమిషన్ వేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, గాజుల సుకన్య, నల్లగొండ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సురెడ్డి సరస్వతి , ఎగ్గడి సుజాత, రాష్ట్ర కార్యదర్శి షేక్ జాను, జిల్లా కార్యదర్శి జక్కలి లలిత, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ ఆక్స్ ఫోర్డ్ స్కూల్ లో ముందస్తుగా "శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో గురువారం ముందస్తుగా " శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు శ్రీకృష్ణుడు, గోపికల చక్కటి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.ఆర్ ఆక్స్ ఫర్డ్లి విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూశ్రీకృష్ణ పరమాత్మ లీలలన్నీ లోక కళ్యాణం కోసమని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ ప్రపంచానికి గీతను బోధించిన శ్రీకృష్ణుడు సర్వజనులకు మార్గదర్శకుడయ్యాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేకుర్తి కంటి ఆసుపత్రిలో విస్తృత సేవలు

భగత్‌నగర్, ఆగస్టు 14 నగరంలోని లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మదేకర్ ఉదార రేకుర్తి కంటి ఆసుపత్రిలో విస్తృత సేవలు ప్రారంభిస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను మినహాయిస్తే ఉత్తర తెలంగాణలో ఏ పట్టణంలో లేని అరుదైన చికిత్సలను రేకుర్తి కంటి ఆసుపత్రిలో ప్రారంభించనున్నారు. ఈ నెల 26వ తేదీన రేకుర్తి కంటి ఆసుపత్రిలో మెల్లకన్నుతో పాటు, కంటి క్యాన్సర్ చికిత్స కోసం ఓక్యులోప్లాస్టీ చికిత్సలను అందుబాటులోకి తేనున్నారు. ప్రతీనెల ఒకరోజు ఈచికిత్సల కోసం వైద్యులు అందుబాటులో ఉండనున్నారు. దీనితో కంటి సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా రేకుర్తిలోనే చికిత్సలు అందించడానికి ఏర్పాట్లు చేశారు.
ఫ మెల్ల కన్నుకు చికిత్స లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాల లో మెల్లకన్నుకు చికిత్సను ప్రారంభిస్తున్నారు. చిన్న పిల్లల్లో కంటి సమస్యలు, చిన్న పిల్లల్లో శుక్లమ్ (మోతె బిందు) కంటి నరానికి సంబంధించిన చికిత్స కోసం నిపుణులైన వైద్యులు వచ్చి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

## 13 మంది వాహన చోధకులు పై కేసు నమోదు.. సిఐ భీమా నాయక్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్డు సేఫ్టీ లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నరసింహ ఆదేశాల మేరకు మరియు డీఎస్పీ కనిగిరి సూచనల మేరకు పామూరు సిఐ భీమా నాయక్ పామూరు సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి అధిక వేగంతో వాహనాలు నడుపుతున్న 13 మంది వాహన చోదకులపై ఓవర్ స్పీడ్ కేసులు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలు సిఐ భీమా నాయక్ తెలిపారు.

## పోలేరమ్మ తల్లి పొంగళ్ళు కు హాజరైన వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని కృష్ణాపురం గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారంహాజరయ్యారు.ఆయన వెంట కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకొండ వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



**నమస్తే హైదరాబాద్ :**కనిగిరి నియోజకవర్గం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు దేవరకొండ చెన్నకేశవులు (మేస్త్రి) శ్రీమతి వెంకట లక్ష్మమ్మ దంపతుల కుమారుడు దేవరకొండ మోహనకృష్ణ శ్రీమతి సుమతి దంపతులు గురువారం నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని దేవరకొండ మోహన్ కృష్ణ దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ బాలయ్య, పోతయ్య, దేవరకొండ వెంకటసుబ్బమ్మ, కుమారి, యాదగిరి నాగేశ్వరరావు, సురేష్ దేవరకొండ వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం.. మన హక్కు, అంతకు మించి భాధ్యత.

### మాగులూరి భానుప్రకాష్ :



**నమస్తే హైదరాబాద్ :**స్వేచ్ఛ కోసం.. ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం, శతాబ్దాల పోరాట త్యాగ ఫలం అఖండ భారత స్వాతంత్ర్యం. అహింసా పరమోధర్మః.. ప్రతి సందర్భంలో వారి పోరాటాన్ని తలచుకుంటూ, వారి నిస్వార్ధ త్యాగాన్ని స్మరించుకుంటూ మన సంఘ జీవన విధానాన్ని, జాతీయ సమైక్యతనూ చాటుకోవటమే మనందరి ముందున్న భాధ్యత. ఒక పౌరుడిగా సమాజం పట్ల భాధ్యత, దేశం పట్ల భక్తి, సాటి మనుషుల పట్ల సహోదర భావం. ఇలా ఎన్నో పాఠాలను మన చరిత్ర మనకు నేర్పించింది. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారతదేశం. కులం, మతం, ప్రాంతం, బాషా బేధాలను ఐక్యంచేసి, ఏకతాటిపై భారత స్వాతంత్ర్య పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలం ఈనాడు కోట్లాది మంది అనుభవిస్తున్నాం. ప్రతి ఒక్కరం క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో తాము ఎంచుకున్న రంగాలలో కష్టపడి పైకెదగాలి. జాతీయత, దేశ ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టైన రాజకీయాలు సంస్కరింపబడాలి. ఓటు అమ్ముకోవటం, పార్టీ ఫిరాయించటం, దౌర్జన్యం లాంటి రుగ్మతల సమాజ జీవశ్చవాన్ని అగ్గితోటి కడగాలి.. ప్రశ్నించే నైజం కావాలి.. విద్య, విజ్ఞాన దృక్పధం పెరగాలి. గ్రామీణ విద్యాభివృద్ధి, యువ చైతన్యం పెంచాలి. స్వాతంత్ర్య పోరాటంలో సమిధలైన ఎందరో మహనీయులకు ప్రణామం చేస్తూ..హొజైహింద్.

## స్వాతంత్ర్యం.. మన హక్కు, అంతకు మించి భాధ్యత గొర్రె ముచ్చు చిన్నారావు



**నమస్తే హైదరాబాద్ :** స్వేచ్ఛ కోసం.. ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం, శతాబ్దాల పోరాట త్యాగ ఫలం అఖండ భారత స్వాతంత్ర్యం. అహింసా పరమోధర్మః.. ప్రతి సందర్భంలో వారి పోరాటాన్ని తలచుకుంటూ, వారి నిస్వార్ధ త్యాగాన్ని స్మరించుకుంటూ మన సంఘ జీవన విధానాన్ని, జాతీయ సమైక్యతనూ చాటుకోవటమే మనందరి ముందున్న భాధ్యత. ఒక పౌరుడిగా సమాజం పట్ల భాధ్యత, దేశం పట్ల భక్తి, సాటి మనుషుల పట్ల సహోదర భావం. ఇలా ఎన్నో పాఠాలను మన చరిత్ర మనకు నేర్పించింది. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారతదేశం. కులం, మతం, ప్రాంతం, బాషా బేధాలను ఐక్యంచేసి, ఏకతాటిపై భారత స్వాతంత్ర్య పోరాటం చేసి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలం ఈనాడు కోట్లాది మంది అనుభవిస్తున్నాం అని హిందుస్థాన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గొర్రె ముచ్చు చిన్నారావు అన్నారు ప్రతి ఒక్కరం క్రమశిక్షణ, నిబద్దత, అంకితభావంతో తాము ఎంచుకున్న రంగాలలో కష్టపడి పైకెదగాలి. జాతీయత, దేశ ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టైన రాజకీయాలు సంస్కరించబడాలి ప్రశ్నించే నైజం కావాలి.. విద్య, విజ్ఞాన దృక్పధం పెరగాలి. గ్రామీణ విద్యాభివృద్ధి, యువ చైతన్యం పెంచాలి. స్వాతంత్ర్య పోరాటంలో సమిధలైన ఎందరో మహనీయులకు ప్రణామం చేస్తూ.. జై హింద్ చిన్నారావు

## కార్మికులను, రోజువారి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి న్యాయవాది విజయ్ జొన్నలగడ్డ



**నమస్తే హైదరాబాద్ :** కార్మికులను రోజువారి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి అంతేకాకుండా ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేయాలి లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వివిధ రంగాల్లో పనిచేస్తున్న కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆదుకోవాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా నత్తెనపల్లి జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. మూడ్రోజులుగా వర్షాలు పడుతూనే ఉన్నాయని మరో మూడ్రోజులు పడే అవకాశాలు ఉన్నట్లుగా వాతావరణశాఖ అధికారులు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. దింతో భవన నిర్మాణ రంగం పై ఆధారపడిన 32 రంగాలతో పాటు వ్యవసాయ తదితర వాటల్లో పనిచేసే కూలీలకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీరికి చౌక దుకాణాల ద్వారా సన్న బియ్యం, కందిపప్పు, నూనె తదితర నిత్యావసర సరుకులతో పాటు ఒక్కొక్క కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించాలని ఆయన సూచించారు. కాంట్రాక్టు దగ్గర పనిచేసే కార్మికులకు మానవతా దృక్పథంతో వెంటనే ఆర్థిక సహాయం అందించి వారు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా వివిధ స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు అయా కార్మికులను ఆదుకునేందుకు మీ వంతుగా తోడ్పాటు అందించాలని అయన కోరారు.

## జాతీయ జెండాలను ముదినేపల్లి మండలంలో బి.జే.పి.పార్టీ ఆద్వర్యంలో ఇంటింటికి పంపిణి చేశారన్న కోటప్రోలు కృష్ణ

**నమస్తే హైదరాబాద్ :** జాతీయ జెండాలను ముదినేపల్లి మండలంలో బి.జే.పి.పార్టీ ఆద్వర్యంలో ఇంటింటికి పంపిణి చేశారన్న కోటప్రోలు కృష్ణ కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ. కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం ముదినేపల్లి మండలం లో ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ సూచనలతో మండలాధ్యక్ష్యురాలు సత్యవోలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో బి.జే.పి.కుటుంబ సభ్యులందరూకలసికట్టుగా తమతమ పరిదిలలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండాలను హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరుతూ,జాతీయ జెండాలను పంచుతున్నారు.

ఈ రోజు జిల్లా బి.జే.పి.పార్టీ కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు,ముదినేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర నాగరాజు ముదినేపల్లి లోని 1వార్డ్ లోగల డాక్టర్ మనోజ్ గృహమందు మర్యాద పూర్వకంగా కలిసి దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం లో భాగంగా అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవికి,డాక్టర్ మనోజ్ లకు జాతీయ జెండాలను అందించారు ముదినేపల్లి మండలములో అన్ని గ్రామాలలోనూ బి.జే.పి.పార్టీ కుటుంబ సభ్యులు జాతీయ జెండాలను ఇంటింటికి వెళ్లి అందిస్తున్నారని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేశి భారతదేశ ఐక్యతని చాటిచెప్పాలని తెలియచేసున్నామన్నారు.



## కోదాడ సబ్ స్టేషన్ సందర్శించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు గత మూడు రోజుల నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షంను సైతం లెక్కచేయకుండా ఈ పరిస్థితుల్లో నా నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉండాలని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని సహృదయంతో ఆలోచించి గురువారం కోదాడ పట్టణ కేంద్రంలో గల సబ్ స్టేషన్ ను సందర్శించి విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చూడాలని, భారీ వర్షాలకు ఎలాంటి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత ట్రాన్స్కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రకృతి వైఫల్య రీత్యా గత మూడు రోజులగా కొనసాగుతున్న తుఫాన్ ను దృష్టిలో ఉంచుకొని మీరు ఎంత రిస్కైనా తీసుకొని మిమ్మల్ని మీరు కాపాడుకొనుచు ప్రజలకు కరెంటు సమస్య రాకుండా నిత్యం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ, కోదాడ మరియు పట్టణ పరిసర గ్రామాలకు మీ వంతు సహాయ సహకారాలు, అందించగలరని ట్రాన్స్కో అధికారులను మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పట్టణము చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు రాజకీయ ప్రముఖులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, కోదాడ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగురవేయండి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి


**నమస్తే హైదరాబాద్ :** ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగురవేయండి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి భారత దేశ ఐక్యతను చాటి చెప్పెందుకు ప్రధాని మోడీ పిలుపు మేరకు ఏ.పీ. సీ.ఏం. చంద్రన్న ఆదేశానుసారం రాష్ట్ర ప్రజలు అందరూ ఒక్కటిగా కలసి తమ తమ నివాస ప్రాంతాలలోని గృహాలుపై జాతీయ జెండాని ఎగురవేద్దాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని,అభివృద్ధిలో అంధ్రరాష్ట్రం గాడి తప్పినదని, ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, పేదరికం లేని నవ సమాజ నవ్యాంధ్ర నిర్మాణం కోసం మన రాష్ట్రం, మన భావి తరాలకు అభివృద్ధి కోసం పునాదిగా మన వంతుగా అంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా మన వంతుగా 116 రూపాయలుని ప్రతి ఒక్కరు తమ విధిగా ప్రభుత్వానికి అందించి నవ్యాంధ్రాన్ని నిర్మించి ప్రపంచ దేశాలులోనే మన రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా,ఆదర్శంగా నిలవాలని, తెలుగింటి ఆంధ్రుల ఆడపడచుగా కొరుతున్నానని మీ వంతుగా సహాయం అందించాలని బి.జే.పి.కుటుంబ సభ్యులకి కూడా తెలియపర్చాలని కోరారు ఈ రోజు జిల్లా బి.జే.పి.పార్టీ కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు,ముదినేపల్లి మండల బి.జే.పి.పార్టీ కుటుంబ సభ్యులు జాతీయ జెండాలను ఇంటింటికి వెళ్లి అందిస్తున్నారని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేశి భారతదేశ ఐక్యతని చాటిచెప్పాలని తెలియచేసున్నామన్నారు.

# సినిమా



## ఈ నటుడు ఆ టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అల్లుడని తెలుసా?

యాక్టర్ రవి శివ తేజ.. యూట్యూబ్‌లో షార్ట్స్ ఫిల్మ్స్ బాగా చూసే వారికి ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సుమారు 400కు పైగా షార్ట్స్ ఫిల్మ్స్ లో నటించి మెప్పించాడు రవి తేజ. ఇతని కామెడీ పంచులు, ప్రాసలకు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ముఖ్యంగా యూట్యూబ్‌లో రికార్డులు కొల్లగొట్టిన సూర్య వెబ్ సిరీస్‌లో షణ్ముఖ్ జస్వంత్ స్నేహితుడు స్వామి పాత్రలో అదరగొట్టాడీ యాక్టర్. ప్రస్తుతం వెబ్ సిరీస్ లు చేస్తూనే మరోవైపు సినిమాల్లో నటిస్తున్నాడు రవి శివ తేజ. ఆ మధ్యన 'నేను స్టూడెంట్ సర్', 'ఉస్తాద్' సినిమాల్లో మెరిసిన అతనికి సోషల్ మీడియాలోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సినిమాలు, వెబ్ సిరీస్ ల సంగతి పక్కన పెడితే.. రవి శివ తేజ శ్యామల అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. జిమ్‌లో పరిచయమైన రవి, శ్యామల మొదట మంచి స్నేహితులయ్యారు. ఆ తర్వాత ఇద్దరి మనసులు కలవడంతో ప్రేమికులుగా మారారు. అయితే శ్యామల టాలీవుడ్ కు చెందిన ఒక స్టార్ డైరెక్టర్ కూతురు కావడంతో తన పెళ్లి జరుగుతుందా? లేదా? అని రవి శివ తేజ భయపడ్డాడు. కానీ శ్యామలనే ధైర్యం చేసి తన ఇంట్లో వాళ్లను ఒప్పించింది. అలా ఇరు కుటుంబ సభ్యుల అనుమతితో పెళ్లిపీటలెక్కారు రవి శివతేజ, శ్యామల. ప్రస్తుతం వీరిద్దరూ హ్యాపీగా లైఫ్ ను లీడ్ చేస్తున్నారు. మరి ఇంతకీ ఈ నటుడి భార్య ఎవరి కూతురో తెలుసా? గతంలో స్వయంవరం, నువ్వే కావాలి, మన్మథుడు, నువ్వునాకు నచ్చావ్, జై చిరంజీవ, మల్లీశ్వరి, ప్రేమ కావాలి వంటి సూపర్ హిట్ సినిమాలు తెరకెక్కించిన కే. విజయ్ భాస్కర్. కాగా శ్యామలతో ప్రేమ, పెళ్లిపై ఒక ఇంటర్వ్యూలో రవి శివతేజ మాట్లాడుతూ.. ' నేను సినిమా ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లో చాలా ఇబ్బందులు పడేవాడిని. నేను కష్టాల్లో ఉన్నప్పుడు శ్యామల అండగా నిలిచింది. అయితే మా మధ్య ప్రేమ మొదలయ్యే నాటికి ఆమె డైరెక్టర్ విజయ భాస్కర్ కూతురని కూడా నాకు తెలియదు. అసలు విషయం తెలిశాక మా పెళ్లి జరుగుతుందా లేదా అనే భయం పట్టుకుంది. అయితే ఎన్ని ఇబ్బందులు, సమస్యలు వచ్చినా శ్యామలనే తన కుటుంబ సభ్యులను ఒప్పించి నన్ను పెళ్లి చేసుకుంది' అని చెప్పుకొచ్చాడు.



## గట్ హెల్త్.. మన ఆరోగ్యం దీనిపైనే డిపెండ్ అవుతుంది..!

మనం తీసుకునే ఫుడ్ మన హెల్త్ పై చాలా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా గట్ హెల్త్ బాగుంటేనే మిగతా ఆరోగ్య విషయాలు బాగుంటాయి. గట్ హెల్త్ అంటే కేవలం పేగుల ఆరోగ్యం మాత్రమే కాదు. ఇది మన డైజెస్టివ్ సిస్టమ్, ఇమ్యూనిటీ పవర్, మలబద్ధకం, గ్యాస్ లాంటి ప్రాబ్లమ్స్ లేకుండా ఉండడాన్ని సూచిస్తుంది.

గట్ హెల్త్ ఎందుకు ముఖ్యం..?

ప్రతి ఒక్కరిలో జీర్ణవ్యవస్థ ఒకేలా ఉండదు. కొందరికి కొన్ని ఫుడ్స్ పడతాయి. మరికొందరికి అవే ఫుడ్స్ ప్రాబ్లమ్స్ క్రియేట్ చేస్తాయి. అందుకే ఒకరి జీర్ణవ్యవస్థను మరొకరితో పోల్చడం కరెక్ట్ కాదు. మనం తీసుకునే ఫుడ్‌లో ఉండే న్యూట్రియెంట్స్ మన పేగులో ఉండే మంచి బ్యాక్టీరియా పెరగడానికి హెల్ప్ చేస్తాయి. ఒకవేళ రాంగ్ ఫుడ్స్ తీసుకుంటే మంచి బ్యాక్టీరియా సంఖ్య తగ్గి గట్ సంబంధిత ప్రాబ్లమ్స్ మొదలవుతాయి.

గట్ హెల్త్ బాలేదని తెలిపే సైన్స్

మీకు చిన్న పనులకే అలసట, నీరసం, చిరాకుగా ఉండటం, తక్కువగా తిన్నా కడుపు నిండినట్లు అనిపించడం లాంటివి ఉంటే.. అది మీ గట్ హెల్త్ సరిగా లేదని సూచించవచ్చు. మీ ఫిజికల్ హెల్త్ మీ గట్ హెల్త్ పైనే డిపెండ్ అవుతుంది. అందుకే హెల్త్‌ను కాపాడుకోవాలంటే గట్ హెల్త్‌కు బెనిఫిట్ చేసే ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవాలి. గట్ హెల్త్‌ను మెరుగుపరచే ముఖ్యమైన ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఫైబర్ ఫుడ్స్

డైజెషన్ ఈజీగా జరగాలంటే ఫైబర్ చాలా అవసరం. ఇది కడుపు నిండిన ఫీలింగ్ ను ఇవ్వడమే కాకుండా.. ఉబ్బసం, మలబద్ధకం, గుండెల్లో మంట లాంటి సమస్యలను



తగ్గిస్తుంది. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు.. ఇవన్నీ ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్స్.

పులియబెట్టిన ఫుడ్స్

ఫెర్మెంట్ చేసిన ఫుడ్స్‌లో సహజంగా తయారయ్యే ప్రోబయాటిక్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఇది బాడీలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. పెరుగు, మజ్జిగ, ఇడ్లీ పిండి, దోశ పిండి లాంటి ఫుడ్స్ మంచి బ్యాక్టీరియా పెరగడానికి సాయపడతాయి. ఇవి గట్ హెల్త్‌ను బాగా మెరుగుపరుస్తాయి.

## ఉదయాన్నే నానబెట్టిన బాదం తింటే బంపర్ బెనిఫిట్స్..



%బాదం ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు. కానీ, వాటిని తినడానికి సమయం, సరైన పద్ధతి తెలుసుకోవటం తప్పనిసరి అంటున్నారు పోషకాహార నిపుణులు.. బాదం పప్పులు ఎప్పుడూ నానబెట్టిన తర్వాత, ఖాళీ కడుపుతో తినాలని సూచిస్తున్నారు. ఈ సమయంలో నోటి లోపల చాలా ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇది బాదంను జీర్ణం చేయడంలో, ప్రయోజనాన్ని పొందడంలో సహాయపడుతుంది. ఒక రోజులో 20 నుండి 30 గ్రాముల బాదం గింజలను తినవచ్చునని చెబుతున్నారు. ఉదయాన్నే బాదంపప్పులు తినటం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం%ౌబాదం పప్పు పోషకాలకు నిలయం. వీటిని తినడం వల్ల ఫైబర్, ప్రోటీన్, విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వు, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ %దీ%2, భాస్వరం, రాగి లభిస్తాయి. ఇవి మెదడు, కండరాలు, కడుపు మరియు గుండెకు ప్రయోజనకరంగా ఉంటాయి. బాదంలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి పనిచేస్తాయి. ఈ ఒత్తిడి కణాలను దెబ్బతీస్తుంది. దాదాపు అన్ని దీర్ఘకాలిక వ్యాధుల అభివృద్ధిలో పాత్ర పోషిస్తుంది.

ఇది కొవ్వులో కరిగే విటమిన్, ఇది జుట్టు, చర్మం, కండరాలకు చాలా అవసరం. కణాల నిర్మాణానికి ఇది చాలా ముఖ్యం. చక్కెర పెరుగుదలను నియంత్రించడానికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర ఆకస్మికంగా పెరగకుండా నిరోధిస్తుంది. తరచుగా అధిక రక్తపోటు గుండెకు ప్రమాదకరం. ఇది గుండెపోటుకు కారణమవుతుంది . దీనిని నియంత్రించడానికి మెగ్నీషియం అవసరం. ఇది బాదంపప్పులలో సులభంగా లభిస్తుంది. కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ బాదం కొలెస్ట్రాల్‌ను తగ్గించే డ్రై ఫ్రూట్‌గా పరిగణించబడుతుంది. ఇది సిరల్లో అడ్డంకులు కలిగించదు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బాదం ఆకలి, బరువును కూడా నియంత్రిస్తుంది. దీనిలోని ఫైబర్, ప్రోటీన్ మొత్తం చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. అందువల్ల ఇది కోరికలను అరికట్టడంలో సహాయపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది) బాదంలో మన రోజూవారీ శక్తికి అవసరమయ్యే ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. హెల్తీ ఫ్యాట్స్, ప్రొటీన్, ఫైబర్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాల కారణంగా వీటిని సూపర్ ఫుడ్ గా పిలుస్తారు. గర్భిణీ స్త్రీల దగ్గరినుంచి మెనోపాజ్ దశకు చేరుకుంటున్న వారందరికీ బాదం పప్పు తీసుకోవడం ఎంతో ముఖ్యమంటున్నారు. నిపుణులు. మెదడుకు ఇవి చేసే మేలు వల్ల వయసుపైబడ్డ తర్వాత వచ్చే ఎన్నో సమస్యల నుంచి మనల్ని కాపాడుతుంది.

మీ గుండె సేఫ్..బ్యాడ్ కొలెస్ట్రాల్ వల్ల ఇబ్బందిపడుతున్న ఎంతో మందికి బాదం వరం లాంటివి. ఎందుకంటే వీటిని శరీరం నుంచి బయటపడేయడంలో అలాగే రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో మేలు చేస్తాయి. అందుకే గుండెజబ్బులున్న వారు, ఆ రిస్క్ ఉన్నవారు కచ్చితంగా డైట్ లో ఇవి చేర్చుకోవాలి.

మెదడు మొద్దుబారకుండా..బాదంలో విటమిన్ ఇ, హెల్తీ ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని చక్కగా కాపాడతాయి. అందుకే బ్రెయిన్ ఫంక్షనింగ్ లో ఎలాంటి అవాంతరాలు లేకుండా చేస్తాయి.

బ్లడ్ షుగర్ రాకుండా.. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ బ్లడ్ షుగర్ ను దరిచేరకుండా చేస్తాయి. అదే విధంగా షుగర్ వ్యాధి రాకుండా ముందు నుంచే శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తాయి.


## ఉదయాన్నే బొప్పాయి తింటున్నారా..?

ప్రతిరోజు ఉదయం లేవగానే బొప్పాయి పండు తింటే మీ లివర్ కు చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. బొప్పాయి పండు మీ లివర్ ను డిటాక్సిఫై చేసేందుకు ఉపయోగపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతున్నారు వారికి బొప్పాయి పండు ఒక వరం అనే చెప్పవచ్చు. బొప్పాయి పండు తింటే ఇందులోని ఫైబర్ వల్ల పేగుల్లో కదలికలు జరిగి మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. షుగర్ వ్యాధిగ్రస్తులు తినగలిగే పండ్లలో బొప్పాయి ఒకటి. బొప్పాయి పండులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు సైతం ఈ పండును తినవచ్చు.

బొప్పాయి పండులో పెద్ద మొత్తంలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలోని కొలెస్ట్రాల్ ను తొలగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే ఫైబర్ మీ కొవ్వును కరిగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తంలో ఉండే సోడియం నిలువలను తగ్గిస్తుంది. ఇలా చేయడం ద్వారా బ్లడ్ ప్రెషర్ కంట్రోల్ అవుతుంది. బొప్పాయి పండును తినడం వల్ల థైరాయిడ్ సమస్య నుంచి బయటపడవచ్చు. ముఖ్యంగా హైపర్ థైరాయిడిజం తగ్గించుకునే అవకాశం లభిస్తుంది. బొప్పాయి పండును మీరు తినడం వల్ల మోకాళ్ల నొప్పుల నుంచి కూడా బయటపడవచ్చు. ఎందుకంటే బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మీ శరీరంలో వాపుని తగ్గిస్తాయి. తద్వారా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎవరైతే మొలల వ్యాధితో బాధపడుతున్నారో వారికి బొప్పాయి పండు ఒక వరం. బొప్పాయిలో ఉండే ఫైబర్ మొలలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే కొందరూ బొప్పాయి ఖాళీ కడుపుతో తినొద్దని చెబుతారు. బొప్పాయిలో పపైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండులో ఎంజైమ్‌లు బీటా-కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కాలేయం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. శరీరం డీటాక్స్ ప్రక్రియ ఉదయం పూట చాలా చురుగ్గా ఉంటుంది. బొప్పాయి ఈ ప్రక్రియలో సహాయపడుతుంది.

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)బొప్పాయి పండును చాలా మంది ఇష్టపడతారు. ఎంతో రుచిగా ఉండే ఈ పండు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే చాలా మంది బొప్పాయి పండును ఇష్టపడతారు కానీ, దాని గింజలను పడేస్తారు. అయితే వాటి గింజలు కూడా ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనవి. ఇవి సాధారణంగా తినకపోవచ్చు, కానీ అవి కొన్ని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయి. ఈ గింజలలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర ఆహార ఔషధాలు ఉన్నాయి. ఇవి మన ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. మరి, బొప్పాయి గింజలు తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాల



గురించి ఇక్కడ తెలుసుకుందాం. 2.శరీరంలో విషపదార్థాలను తొలగించడం:

బొప్పాయి గింజలు డిటాక్సిఫైయింగ్ లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే అంసం, ప్రత్యేక రసాయనాలు, యాంటీ-ఆక్సిడెంట్ల వలన శరీరంలో ఉన్న టాక్సిన్లు తొలగించబడతాయి. తద్వారా రక్తం శుద్ధి చేయబడుతుంది.

3. హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం:

బొప్పాయి గింజలలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఇతర పోషకాలు గుండెకు మేలు చేస్తాయి. ఇవి చెడు కొలెస్టరాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే మంచి కొలెస్టరాల్‌ను పెంచతాయి. దీని వలన హృదయ సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు.

4.అవార్ధి (కేన్సర్) నిరోధక లక్షణాలు:

బొప్పాయి గింజల్లో ఉండే కొన్ని రసాయనాలు కేన్సర్‌ను నిరోధించే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి క్యాన్సర్ సృష్టించే ఉత్పత్తులను నశింపజేస్తాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం ఈ గింజలు క్యాన్సర్ సెల్స్‌ను అడ్డుకుంటాయని ధ్రువీకరించాయి.

5.లివర్ ఆరోగ్యాన్ని కాపాడటం:

బొప్పాయి గింజలు లివర్ ఆరోగ్యాన్ని పెంచుతాయి. ఇవి లివర్ డిటాక్సిఫికేషన్ కు సహాయపడతాయి. అలాగే మంట తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి.

6.బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రించడం:

బొప్పాయి గింజలు మధుమేహం ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనవి. ఈ గింజలు ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కొంతమంది అధ్యయనాలు సూచించినట్లుగా వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ లో ఉంటాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..